# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్  సంపుటి : 2  సంచిక : 144  సోమవారం  24 - 06 - 2024  పేజిలు : 08  వెల : 5




## ఉప్పల్, నాగోల్ పోలీస్ అధికారులపై

# బదిలీ వేటు..

### కారణమిదే..?

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు** : విధుల్లో నిర్లక్ష్యం, తప్పుచేసిన అధికారులపై తెలంగాణ పోలీస్ శాఖ వరుసగా చర్యలు చేపడుతోంది. పోలీస్ శాఖ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కిందిస్థాయి అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. తప్పు చేసిన అధికారులను ఎన్నిసార్లు హెచ్చరించినా ఇష్టారీతిగా వ్యవహరిస్తుండటంతో బదిలీ వేటు వేసి సీపీ 2 లో

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## అటు పార్లమెంట్, ఇటు ఏఐసీసీ నేతలతో కీలక భేటీ



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. సోమ, మంగళవారం ఢిల్లీలోనే ఆయన ఉండనున్నారు. పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కానున్నారు. దీంతోపాటు ముఖ్యమంగా మంత్రిమండలి విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై చర్చించే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో అవకాశం ఉంది. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించిన సీఎం రేవంత్ త్వరలోనే మంత్రివర్గం విస్తరించనున్నట్లు సమాచారం. దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ లాంటి వారితో చర్చించినట్లు తెలిసింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి 2 లో



## హైదరాబాద్‌లో

# కుండపోతగా వర్షం

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు** : భాగ్యనగరంలో భారీ వర్షం దంచికొడుతోంది. ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా కారు మబ్బులు కమ్ముకున్నాయి. భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. వర్షం వల్ల పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉపరితల ఆవర్తనంతో వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని ఫిలింనగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట, సనత్ నగర్, నగర్, నాగోల్, చైతన్యపురి, కొత్తపేట్, ముషీరాబాద్, చిక్కడపల్లి , రాంనగర్, ముషీరాబాద్, అశోక్ నగర్ పలు ప్రాంతాల్లో భారీ వర్షం పడుతోంది.

## తిర్మలాపూర్‌లో దారుణం

### మామతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**కామారెడ్డి,తెలంగాణముచ్చట్లు :** బాన్సువాడ మండలం తిర్మలాపూర్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. భర్త రాములును మామ నారాయణతో కలిసి భార్య మంజుల హత్య చేసింది. గొడ్డలితోదారుణంగా నరికి చంపి ఇంటి వెనక గోతిలో పాతిపెట్టారు. అనంతరం భర్తకనిపించడం లేదని మంజుల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటి వెనక గోతిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. గోతిని తవ్వి మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం నిందితులు మామ నారాయణ, భార్య మంజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## నీట్ పరీక్ష పత్రం లీకేజ్ వెనుక

# కేంద్రమంత్రులు

### కాంగ్రెస్ నేత సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజ్ చేసిన నిందితులను విచారిస్తే బీజేపీ నేతల బండారం బయటపడుతుందని చెప్పారు. బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడికి ఈరోజు( ఆదివారం) యూత్ కాంగ్రెస్ పిలుపు నిచ్చింది. దీంతో బీజేపీ ఆఫీను ముట్టడికి వెళ్లిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు వారికి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడ కొద్దిసేపటి వరకు ఘర్షణ వాతావరణం నెలకొంది. బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు.

# రా తేల్చుకుందాం

## మంత్రి ప్రభాకర్‌కు పాడి కౌశిక్ రెడ్డి సవాల్



**హుజురాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశానని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ ఉంటాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ' ఫ్లై యాష్ రవాణాలో నాకు పొన్నం ప్రభాకర్ లీగల్ నోటీసులు పంపించారు. మీ లీగల్ నోటీసులకు మా లీగల్ టీమ్ లీగల్‌గా సమాధానం చెప్తుంది. ఫ్లై యాష్ రవాణాలో పొన్నం ప్రభాకర్ డబ్బులు తీసుకోకపోతే బుధవారం టీటీడీ వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో ప్రమాణానికి సిద్ధమా...? బుధవారం రోజు పొన్నం ప్రభాకర్ రాకపోతే మరిన్ని నిజాలు బయటపెడతాము" అని సవాల్ విసిరారు. హుజురాబాద్ ఎమ్మెల్యేకు చెక్కులు ఇవ్వవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ 2 లో



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తాం

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆర్టికల్ 370 రద్దు కోసం పట్టుపట్టారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని కోరుకున్నారని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శ్యాం 2 లో

# సిఎం అంటే 'కటింగ్ మాస్టరా'?

## కేటీఆర్ సెటైరికల్ ట్వీట్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు విచ్చలవిడిగా హామీలు ఇచ్చేసి.. ఇప్పుడు ఆ హామీల్లో కోతలు పెడుతున్నారంటూ దుయ్యబట్టారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన.. అంటే కటింగ్ మాస్టరా?' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకంలో కోత విధిస్తోందని ఆరోపించిన ఆయన.. ఆ కోతలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం తీరును తప్పుపట్టారు.

**కేటీఆర్ 'ఎక్స్ పోస్ట్' యధావిధిగా..**

'ముఖ్యమంత్రి గారు అంటే 'కటింగ్ మాస్టరా'? ప్రతి పథకంలో లబ్దిదారుల సంఖ్యకు కోత పెట్టడమే లక్ష్యమా? 2 లో

## విద్యుత్ కమిషన్ నుంచి

# జగదీష్ రెడ్డికి లెటర్.. ఏమన్నారంటే..?



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** విద్యుత్ కమిషన్ నుంచి తనకు లెటర్ వచ్చిందని.. కమిషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారిపై తన అభిప్రాయం చెప్పాలని లెటర్ పంపించారని మాజీమంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు సాయాన్ని ఆపడానికి వీలులేదన్నారు. రైతు భరోసా పేరుతో రూ. 15,000 ఇస్తామని మాట తప్పారని మండిపడ్డారు.కేబినెట్ సబ్ కమిటీ రైతులను మోసం చేయడానికి వేసిన కమిటీ అని చెప్పారు.రైతు రుణమాఫీతో సంబంధం లేకుండా రైతు బంధు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కమిషన్‌కు వాంగ్మూలం ఇచ్చిన వారి తప్పులను బయటపెడతానని అన్నారు.ఛత్తీస్ ఘడ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్,విద్యుత్ అధికారుల నుంచి కమిషన్ సమాచారం తీసుకోవాలని తెలిపారు. పర్యావరణ అనుమతులు ఇచ్చిన వారిని విచారణకు పిలుస్తారా...? అని జగదీష్ రెడ్డి ప్రశ్నించారు.

# సెలూన్ షాపులో భారీ అగ్ని ప్రమాదం

## ఆ తర్వాత ఏం జరిగిందంటే..?



**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు :** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగింది. సుచిత్రలో గల ఉప్పల సెలూన్ లో ఏసీ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.మంటల ధాటికి సెలూన్ పూర్తిగా దగ్ధం అయింది. దట్టమైన పొగలు 2 లో

# సంపాదకీయం

## రైల్వే టికెట్ల బుకింగ్‌పై ఆంక్షలు... ఎలా పడితే అలా కుదరదు!

రైల్వే టికెట్లకు సంబంధించి వ్యవస్థను సమూలంగా మార్చిన విషయం తెలిసిందే. ఒకప్పుడు స్టేషన్ కు వెళ్లి టికెట్లు తీసుకునే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు ఇంట్లో కూర్చుని.. ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకునే వ్యవస్థ వచ్చింది. ముఖ్యంగా ఐఆర్ సీటీసీ వ్యవస్థ ద్వారా.. మనకు టికెట్లు బుకింగ్ సదుపాయం మరింత ఈజీ అయిపోయింది. దీంతో అక్రమాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రైల్వే టికెట్ల బుకింగ్‌పై ఆంక్షలు విధిస్తూ.. కేంద్రం నిర్ణయం తీసుకుంది. సహజంగా చాలా మంది ఐఆర్ సీటీసీలో లాగిన్ ఉంటుంది. దీంతో వారు ఎవరికైనా టికెట్లను బుక్ చేసే స్తూ ఉంటారు. కొందరు ఫ్రెండ్స్ కోసం.. మరికొందరు బంధువుల కోసం కూడా.. టికెట్లు బుక్ చేస్తారు. అయితే.. ఇలా చేస్తున్న క్రమంలో మోసాలు జరుగుతున్నాయని రైల్వే శాఖ గుర్తించింది. పైగా పన్నులు కూడా వసూలు కావడం లేదని భావించింది. ఈ నేపథ్యంలో థర్డ్ పార్టీ అంటే.. రక్తసంబంధీకులు కాని వారికి ఎవరు బడితే వారు.. టికెట్లు బుక్ చేసుకునేందుకు నిషేధం విధించింది. కేవలం రైల్వే శాఖ నుంచి లైసెన్సు తీసుకున్న ఏజెంటు ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని రైల్వే శాఖ స్పష్టం చేసింది.. ఇలా కాకుండా.. ఎవరికిబడితే వారికి టికెట్లు బుక్ చేస్తే.. వాటిని రద్దు చేయడంతోపాటు.. బుక్ చేసిన వారికి రూ.10 వేల జరిమానా మూడేళ్ల జైలు రెండూ ఏకకాలంలో విధిస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దీనివల్ల రైల్వే శాఖకు ఆదాయంతోపాటు.. నిబంధనల ప్రకారం టికెట్ల ప్రక్రియ సాగుతుందని తెలిపింది. జీఎస్టీ తగ్గింపు.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మండలి సమావేశం పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చింది. రైల్వే ప్లాట్‌ఫాం టికెట్లకు జీఎస్టీ మినహాయింపు నిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. రైల్వే ప్లాట్‌ఫాం టికెట్లతో సామాన్యుడిపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు వీటిపై కౌన్సిల్ జీఎస్టీ మినహాయింపునిచ్చింది. అదేవిధంగా రైల్వే స్టేషన్లలో విశ్రాంతి గదులు, వేచివుండే గదులు, క్లాక్‌రూం ఫెసిలిటీ, బ్యాటరీతో నడిచే కార్లపై జీఎస్టీ మినహాయింపునిచ్చినట్టు నిర్మలా సీతారామన్ చెప్పారు.

# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం

- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు
- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి
- రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం

ఖమ్మం, : రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం , టీఎన్జీవోస్ కాలనీ, సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇస్తామన్నారు. లింక్ రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతును రాజు చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబోతున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకి గోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు: రాపర్తి రాజు



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపి, బొగ్గు బ్లాక్ లను నేరుగా సింగరేణికే కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యుడు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ... రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాలా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల వేలం పాటను ప్రారంభించిందని మండిపడ్డారు. అలాగే బొగ్గు బ్లాక్ లను నేరుగా సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రం నుంచి కేంద్రం లో బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదులో ఈ ప్రక్రియను ప్రారంభించడం ఆందోళనకరమని విమర్శించారు. ఒకవైపు బొగ్గు గనులను ను వేలం వేస్తూ మరోవైపు సింగరేణి ప్రైవేటీకరించవమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బుకాయిస్తున్నారని పేర్కొన్నారు. వేలంపాటను రద్దు చేయాలని రాష్ట్రంలో బొగ్గుతవే సంస్థగా సింగరేణి అప్పగించాలని మోడీ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో రెండు ప్రైవేటు సంస్థలకు కేంద్రం కట్టబెట్టిన రెండు బొగ్గు గనులు కూడా తిరిగి సింగరేణి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్ర సంపాదన ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతుందని విమర్శించారు. బొగ్గు బ్లాకులు ప్రవేటు పరం అయిన తర్వాత సింగరేణి నష్టాలపాలై మూతపడే స్థితికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నెట్టుతుందన్నారు. బొగ్గు బ్లాక్లో ప్రవేటికరణలో రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా డిమాండ్ చేయడం తగదని పేర్కొన్నారు. వేలంపాటను రద్దు చేయాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్ నేరుగా అప్పగించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా తెలంగాణ గుండెకాయ సింగరేణి కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రజలు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, ఎండి షబానా, ఎస్కే ఇక్బాల్, నల్ల తీగల శ్రీను ,నక్క యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కీర్తిని ఆశీర్వదించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : దేవరుప్పుల మండలం పెద్దమదుర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోరం నరేందర్ కుమార్తె కీర్తి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం ఆదివారం జరగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరై కీర్తిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉమేష్,మండల నాయకులు జోగు బిక్షపతి యువజన నాయకులు చంద్రగిరి సంపత్,గోరిపల్లి సంపత్ తదితరులు ఉన్నారు.

# బాధితుడు సోంమల్లయ్యను పరామర్శించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జనగామ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ తండ్రి కోతి సోంమల్లయ్యకు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా యువజన నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆదివారం కోలుకొండ గ్రామంలో ఆయనను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఏల్లేష్,కొడకండ్ల ఏఎంసి డైరెక్టర్ యాకస్వామి,మండల నాయకులు ఎండి కాశీం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు,రామ్మూర్తి,నలుగురి పరుశరాములు,చింత నరేష్,చీకట్ల కుమార్, భాష్యంపెల్లి రాజు,శ్రావణ్, అశోక్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ విప్‌గా ఎంపీ దివకొండ దామోదర్‌రావును నియమిస్తూ బీఆర్ఎస్ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు వారి నియామకాన్ని ఖరారు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యసభ సెక్రటరీ జనరల్?కు లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలె రాజ్యసభలో పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కె.ఆర్.సురేశ్‌రెడ్డిని నియమించారు. ఇంతకు ముందు పార్లమెంటరీ పార్టీ, రాజ్యసభ పక్షనేతగా ఉన్న కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో సురేశ్ రెడ్డికి అవకాశం దక్కింది. దీంతో తాజాగా వీరిని కూడా నియమిస్తూ రాజ్యసభ సెక్రటరీ జనరల్?కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ రాశారు.



# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన నల్ల శ్రీరామ్

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత సాయిలు శనివారం సాయంత్రం మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆదివారం వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెలూన్ షాపులో భారీ అగ్ని ప్రమాదం

రావడంతో సెలూన్ పైన అంతస్తులో గల ముగ్గురు యువతులకు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణం నష్టం ఏమీ జరగలేదని చెప్పారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సిఎం అంటే ‘కటింగ్ మాస్టరా’?

సిఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా? నాడు.. పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారు. నేడు.. రూ. 2 లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. మొదలు రూ. 39 వేల కోట్లు అని ఇప్పుడు రూ. 31 వేల కోట్లకు కటింగ్ పెట్టి కుదించారు. పాసు బుక్కులు లేవనే నెపంతో.. లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించం.. రేషన్ కార్డు సాకు చూపి.. లక్షల మందికి మొండి చెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించం.. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంతమందికి.. చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంతమందికి.. శూన్యహస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకోం.’ అని సీఎం రేవంత నిర్ణయాలపై కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్టికల్ 370 డి రద్దు చేశారని గుర్తుచేశారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మోదీ ప్రభుత్వం కొనసాగిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# రా తేల్చుకుందాం

ఆర్డీవో, ఎమ్మార్వోలకు చెబుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పింఛన్ల పెంపు గురించి మర్చిపోయార న్నారు. మూడు నెలల పింఛన్లను రేవంత్ రెడ్డి ఆపారని చెప్పారు. వంద రోజుల్లో పింఛన్లు పెంచుతా మని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. తాము ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కుటుంబానికి ఇద్దరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజక వర్గాల్లో ప్రోటోకాల్స్ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కళ్యాణలక్ష్మి చెక్కుల ను తమకు తెలియకుండా పంపిణీ చేస్తున్నారన్నారు. చెక్కులను ఎమ్మెల్యేకు ఇవ్వవద్దని మంత్రి ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇస్తున్నారన్నారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హై కోర్టుకు వెళ్తానని తెలిపారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటు లభించలేదు. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉండగా.. ప్రస్తుతం నలుగురికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మరికొందరు చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సీనియర్ నేతలు ఎవరైనా వస్తే వారికి మంత్రి పదవి లభించేఅవకాశంఉన్నట్లు తెలుస్తోంది. జూన్ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని సమాచారం.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి

## - ఆరు నెలల్లోనే 100కు పైగా ఎల్ఓసి లను అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** సేవే పరమావధిగా భావించి ప్రతిక్షణం ప్రజల కోసం తపిస్తూ పనిచేస్తున్న మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నిరుపేదల వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించారు .193 రోజుల్లో 105 ఎల్ ఓ సి లను బాధితులకు అందజేసి తన సేవాభావాన్ని రుజువు చేసుకున్నారు. 2023 డిసెంబర్ 9వ తేదీన వనపర్తి ఎమ్మెల్యేగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఆయన పేద ప్రజల ఇబ్బందులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అందులో అత్యవసర వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకార అందిస్తూ.. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్నారు. పలు ఆసుపత్రులలో వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అత్యవసర సేవలు అందించేందుకు ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి ఎక్కడ వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చూస్తున్నారు. నిరుపేదలైన తాము ప్రాణాపాయ స్థితిలో ఉండి ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో తమకు నేనున్నానంటూ భరోసా కల్పించి ఆసుపత్రి వర్గాలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ తానే స్వయంగా వచ్చి పర్యవేక్షించి లక్షల విలువచేసే ఎల్ ఓ సి లను మాకు అందజేసి మా ప్రాణాలకు తన ప్రాణాలను అడ్డువేసి కాపాడుతున్నడని ఇలాంటి సేవాభావం గల రాజకీయ నాయకుడు మన వనపర్తి ఎమ్మెల్యేగా రావడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఎల్ ఓ సి అందుకున్న లబ్ధిదారులువనపర్తిఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం ప్రజాసేవకై మాత్రమే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎల్లవేళలా ప్రజాసేవలోనే ఉంటాననిఎవరికి ఎలాంటిఇబ్బందులుఉన్న నేరుగా తనను ఆశ్రయించ వచ్చునని ఆయన నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు.

# నిరుపయోగంగా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు


## - లబ్ధిదారులకు డబల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించాలి

## - వనపర్తి కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**వనపర్తి ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి పట్టణ రాజపేట లో డబుల్ బెడ్రూం ఇండ్లను ఆదివారం వనపర్తి నియోజకవర్గం కా%శీ%టెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. గత ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, పేద ప్రజలకు దక్కకుండా నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో కేవలం 5 నుంచి 6కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. మిగతా బ్లాక్ రూము అన్ని కూడా నిరుపయోగంగా తాళాలతో ఉండటం తో లబ్ధిదారులతో దయానంద్ ముదిరాజ్ చరవాణి ద్వారా సంభాషించారు.ఇంకా కొన్ని పనులు అసంపూర్తి గా ఉన్నాయని వాటి వాళ్ల ఇబ్బందులకు గురవతున్నాయని అందుకే వచ్చిన వారు తిరిగి వెళ్ళి పోతున్నా ఎవరు పట్టి%శీ%చుకోవడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ అధికారులు నాయకులు డబుల్ బెడ్ రూమ్ వాటి పనుల గురి%శీ%చి బిల్లుల మంజూరు అంశం పై విచారణ జరపాలి. నిరుపేద ప్రజల అంశం కనుక అధికారులు స్పందించి లబ్ధిదారులకు ప్రజలకు కావాల్సిన వసతులు కలిపించాలని కోరారు.??ఒకవేళ డబుల్ బెడ్ రూమ్ అవసరం లేదు అనుకుంటే వేరే బీద వారికి మంజూరు చెయ్యాలని కోరారు.

# చిన్నారి ఐశ్వర్యను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:** దేవరుప్పుల మండలం, పెద్దమడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దిగోజు కిషోర్ కుమార్తె ఐశ్వర్య నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని వేడుకల మందిరంలో జరగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరై చిన్నారి ఐశ్వర్యని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పెద్దమడూర్ ఎంపిటిసి పానుగంటి గిరి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోచంపల్లి కొండయ్య,బోనగిరి యాదగిరి,మామిళ్ళ వీరన్న,జోగు మహేందర్,మునిగొండి రాములు,బెజగం మల్లయ్య,రేగుల శ్రీను,రుద్రోజు మదనయ్య,మునిగ యాదగిరి,పానుగంటి ఎల్లయ్య,గనుపాక శ్రీను, గనుపాక పరుశురాములు,గనుపాక యాదగిరి,శీలం బీరయ్య,రుద్రోజు పరమాత్మ,రుద్రోజు నరసింహాచారి,చెరుపల్లి ముత్తయ్య,అల్వాల బిక్షపతి,ఇక్కుర్తి పవన్, బెజగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాలు

## - ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం సర్వం సిద్ధం

## - తీరనున్న రైతుల రుణమాఫీ

## - ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోబోతున్నాం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. రైతు రుణమాఫీ పై మంత్రివర్గం ఆమోదం తెలపడంతో ఆదివారం పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి బాణాసంచా కాల్చి రైతు రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. గత పదేళ్లలో రైతులకు రుణమాఫీ అందక ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎంపీపీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే రైతు రుణమాఫీ చేస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసిందని ఎంపీపీ రఘు ప్రసాద్ తెలిపారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటస్వామి , మణిగిల్ల తిరుపతిరెడ్డి, పుల్లన్న యాదవ్, బుచ్చన్న, శివ యాదవ్, అల్వాల సుదర్శన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్ఎస్పి క్యాంపు రోడ్ లోని ప్రభుత్వ ఎస్సి బాలుర బి, సి, ఆనందనిలయం వసతి గృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలు వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ లను పరిశీలించారు. స్టోర్స్ లో వంట సామాగ్రిని పరిశీలించారు. కూరల్లో వాడే కారంను పరిశీలించి, శాంపిల్ తీసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను, మెనును అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. సరిపోను వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతిగృహ విద్యార్థులతో భోజనం, చదువు, ఏవైనా సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మంచాలు వెనుక భాగంలో బయట ఉండడాన్ని గమనించి, వార్డెన్ ను మందలించారు. మరమ్మత్తులు ఉన్న మంచాల మరమ్మతులు చేపట్టాలని, పనికిరాని వాటిని స్క్రాప్ గా తీసివేయాలన్నారు. బయటి వ్యక్తులను హాస్టల్లోనికి అనుమతించరాదని తెలిపారు. నిర్వహణ లోపాలను సహించేది లేదని అదనపు కలెక్టర్ అన్నారు.



# బ్లడ్ తో వేయించిన చిత్రపటం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అందజేత

**తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల :** తన బ్లడ్ తో ఎమ్మెల్యే చిత్రపటాన్ని వేయించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నడు లొడంగి అశోక్ వివరాలలోకి వెళితే దేవరుప్పుల కేంద్రానికి చెందిన సోషల్ మీడియా నెంబర్ లోడంగి అశోక్ తన బ్లడ్ తో ప్రియతమ నాయకురాలు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడల యశస్వినీ రెడ్డి చిత్రపటాన్ని గియించి ఆదివారం పాలకుర్తి మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి చిత్రపటాన్ని అందజేశాడు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దరావత్ రాజేష్ నాయక్,బొనగిరి యకన్న,ఎస్సీ సెల్ ఇనుమూల నాగరాజు,నరేందర్,మాసంపెల్లి సాత్విక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న వరంగల్ లో జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ సభ

## - 30 ఏళ్ల పాటు దండోరా అలుపెరుగని పోరాటం

## - ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లే ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం

## - కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అన్నారు .అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఎమ్మార్పీ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసినపోరాట మే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు. తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఎన్డీఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జులై 7 నాటికి ఎమ్మార్పీ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకుని నల్ల షర్టు బ్లాక్ పాయింట్తో డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుస్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్ ఏదవలి భాస్కర్ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య మాదిగ శేఖర్ చెన్నయ్య మాదిగ కృష్ణయ్య శ్రీనివాసులు యాది మాదిగ నాగరాజు మాదిగ నాగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న .... జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రజలు తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో రైతులు పంటల మీద తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ మీటింగ్ లో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ రాజీవ్ చౌక్ దగ్గర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .అనంతరం చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చిత్తశుద్ధితో అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పంటల పైన తీసుకున్న రెండు లక్షల వరకు రుణమాఫీ ని మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి గారు, మంత్రి మండలి సభ్యులు అందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కావున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుంది. గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. గత భారాస ప్రభుత్వంలాగా విడతలవారీగా కాకుండా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని అనడం కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మర్ మియా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాగి వేణు, చీర్ల జనార్ధన్ ,చెన్న రాములు, కోల వెంకటేష్, కౌన్సిలర్ పద్మ పరశు రాం, అక్తర్,అనీష్ ,మెంటంపల్లి రాములు, దివాకర్,రోహిత్, జానకి రాములు, బాబా, వెంకటేశ్వర్ రెడ్డి,దాశరాజుల భాస్కర్,అబ్దుల్లా, ఎల్లయ్య, ఆనందరావు, కుమ్మరి గోవింద్ ,విష్ణువర్ధన్ రెడ్డి, మసికొండ,సిరివాటి సురేష్, సహదేవుడు, పాతపల్లి చంద్రశేఖర్ ,గడ్డం వినోద్, నరసింహ,దిలీప్,రాంబాబు,నాగవరం వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, చంద్రశేఖర్ , లలిత,విజయ్, శివ, నవీన్ ,కుమార్,చరణ్,రవి,సందీప్,మహేష్, పురుషోత్తం, కార్తీక్, మౌలాలి, రామ్ చరణ్,విజయ్ , పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న మాదిగ జనసభను జయప్రదం చేయండి

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు-మైస ఉపేందర్ మాదిగ



స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు: ఉమ్మడి వరంగల్ జిల్లా, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎం అత్యవసర ముఖ్య నాయకులు సమావేశంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవ స్థాపకులు మైస.ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి ముఖ్య అధితిగా పాలుగొంటున్న మాదిగ జనసభను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరినారు. మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మాదిగ జనసభలు,ఈ నెల జూన్ 25న స్టేషన్ ఘన్ పూర్ లో మాదిగ జనసభ జరుగుతుందని తెలిపినారు.ఈ మాదిగ జనసభకు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు,మాదిగ జే.ఏ.సి., అనుబంధ సంఘాల నాయకులు,మేధావులు,అభిమానులు,శ్రేయోభిలాషులు,విద్యార్థులు,మహిళలు అత్యఅధిక సంఖ్యలో పాల్గొని మాదిగ జనసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎం.హెచ్. పి.యస్. రాష్ట్ర ఉపాధ్యక్షులుగోవిందు.అశోక్,వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల.మైపాల్,రాష్ట్ర యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సింగపురం.దయాకర్. తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలభిషేకం



కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ కి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షుడు దొంగల కుమార్ యాదవ్ ఆధ్వర్యం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి బోడగుట్టలో ఆదివారం ఆ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సెల్ రాష్ట్ర సమన్వయకర్త ఇప్ప శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు, రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ బిలాల్, భుషపాక శ్రీనివాస్, కొమురవెల్లి రమేష్ ,మహమ్మద్ అలీమ్, బండారి రాజేందర్ రైతులు గాడి వాన సదానందం, ఎడ్ల ఎల్ల స్వామి, బొల్లం రాజు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరంలోపే అన్ని సమస్యలకు పరిష్కారం


- అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు
- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో మంత్రికి పాలాభిషేకం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు:రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గం లోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా కైకొండాయిగూడెం , టీఎన్జీవోస్ కాలనీ, సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇస్తామన్నారు. లింక్ రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతును రాజు చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబోతున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకి గోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం లో 7 లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగి పోయి కొట్టుకు పోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా నాయుడు పేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల కు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రయ్య మృతికి మంత్రి పొంగులేటి సంతాపం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన పద్మశ్రీ అవార్డ్ గ్రహీత “ సకిని రామచంద్రయ్య” అనారోగ్యంతో వారి స్వగృహంలో ఆదివారం మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ, నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మల్లు నందిని





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు ఖమ్మం- చాంబర్ ఆఫ్ కామర్స్ సర్వ సభ్యులు %ఙ% కూరపాటి కిషోర్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి పండ్లు, జ్యూస్ పంపిణీ చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక %ఙ% విద్యుత్, ప్రణాళిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని. ఈ కార్యక్రమంలో.. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, గోల్డ్ కాసిం, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మాజీ జడ్పిటిసి కూరపాటి తిరిష, చింతకాని మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్, ఆవుల నాగేశ్వరావు, ప్రకాష్, గుండెపోగు నరేష్,తదితరులు పాలుగోన్నారు.

# ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్, కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయ తనిఖీ చేసి, పెండింగ్ ధరణి, రిజిస్ట్రేషన్ స్లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియ లో వేగం పెంచాలన్నారు. రిజిస్ట్రేషన్ స్లాట్ల విషయమై దరఖాస్తుదారునికి సమాచారం అందించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల తహసీల్దార్ రాంబాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I’d: telanganamuchatlu.in@gmail.com